## పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలి

**టీఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్‌కుమార్**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 19, ప్రభాతవార్త :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఆర్‌టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీలోని యుపిఎస్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా 40శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని ప్రకటించాలని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను వెంటనే పదోన్నతుల ద్వారా బర్తీచేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికులను నియమించాలని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్‌గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మోహనశర్మ, రామాయంపేట మండల మాజీ అధ్యక్షులు సరాఫ్ ఇంద్రసేనాచారి పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపి సురేశ్ శెట్కార్

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జహీరాబాద్ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. జహీరాబాద్ మండలంలో 193 మంది, నాయల్‌కల్ మండలంలో 175మంది, కోహీర్ మండలంలో 158 మంది, మొగుడంపల్లి మండలంలో 41మంది, ఝరాసంగం మండలంలో 141మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంతా ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తూచతప్పకుండా అమలు చేస్తూ పేదల సంక్షేమానికి బాటలు వేస్తున్నారన్నారు. రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, ఆర్‌డిఓ రాజు, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, రామలింగారెడ్డి, మక్సుద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు ఎంజి రాములు యాదవ్, శుక్లవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

**జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డిబ్యూరో జులై 19.ప్రభాతవార్త:** ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని రిక్షాకాలనిలో మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి, కలెక్టర్ పర్యటించారు. దోమల నివారణకు ఇంట్లోని పూల కుండీలు, ఫ్రిడ్జ్, టైర్లు, కొబ్బరి బోండాలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బంది రాకుండా ఆరగ్య సేవలు అందించాలని, వర్షాకాలం నేవపధ్యంలో పట్టణాల్లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఉండేందుకు మందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి తగు చర్యలు చేట్టాలని సూచించారు. 5సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ఇళ్ళకు ఆశ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ జింక్ ఇవ్వాలని అన్నారు. విషజ్వరాలు, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యాక్రమంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో పాటు, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ చౌహన్, జిల్లా వైద్యాదికారిణి గాయత్రీదేవి, మున్సిపల్ డిప్యూటి ఇఇ ఇంతీయాజ్, కౌన్సిలర్ అజ్జు తదితరులు పాల్గోన్నారు.

## వెల్దుర్తిలో పేట్రేగిన దొంగలు

**ఐదు ఇళ్ల తాళాలు పగులగొట్టి.. రెండు ఇళ్లల్లో నగదు, వెండి అపహరణ**



దొంగలు పగుగొట్టిన బీరువ

**వెల్దుర్తి, జూలై19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో గురువారం రాత్రి దొంగలు భీభత్సం సృష్టించి తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా ఎంచుకొని ఐదు ఇళ్ల తాళాలు పగులగొట్టి రెడు ఇళ్లలోనికి వెళ్లి బీరు వాలలోని వెండి, నగదును చోరీ చేసిన సంఘటన చోటుచేసుకుంది. వెల్దుర్తికి చెందిన రజియా బేగం, అవుసుల నాగమని, ఇసుగారి రాజయ్య, కిష్టంగారి ప్రవీణ్, హనుమాజి శివశంకర్‌ల ఇళ్లకు తాళాలు ఉండగా తాళాలను దొంగలు పగుళగొట్టారు. ఇళ్లల్లో ఎవరూ లేకపోవడం, తాళాలు వేసి ఉండటంతో దొంగలకు అనువుగా మారింది. దీంతో రజియా బేగం, నాగమణిల ఇళ్లల్లో తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లి బీరువాలను ధ్వంసం చేసి రజియా బేగంకు ఇంట్లో 4 వేల రూపాయల నగదు, ఏడు తులాల వెండి సామాగ్రి, నాగమణి ఇంట్లో 8 వేల నగదు, ఇతర వస్తువులు, కిష్టంగారి రాజయ్య ఇంట్లో 8 వేల నగదును దొంగలు చోరీ చేశారని బాధితులు వాపోయారు. ఈ సంఘటన విషయం స్థానిక పోలీసులకే చేరవేయడంతో శుక్రవారం ఉదయం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం మెదక్ నుండి క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. వెల్దుర్తిలో పక్షం రోజుల క్రితం వైన్ షాప్‌తో పాటు నాలుగు షటర్ల తాళాలు పగులగొట్టారని, రోజు రోజుకూ దొంగలు పేట్రేగిపోతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వాటికి మరమ్మత్తులు లేక వృధాగా ఉన్నాయని, సీసీ కెమెరాలు పనిచేస్తే ఎంతో కొంత దొంగలను పట్టుకోవడానికి వీలుండేదన్నారు. గతంలో ఉన్న పోలీసలు వాటికి మరమ్మత్తులు చేశారని, ప్రస్తుతం ఉన్న పోలీసులు వాటిని పట్టించుకోవడం లేదని, దీంతో దొంగలు పెట్రేగిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు తగిన చర్యలు తీసుకొని దొంగలను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆశా వర్కర్లకు 18వేల వేతనం అందించాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా**

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ఆశా వర్కర్లకు నెలకు 18వేల రూపాయల ఫిక్స్ వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికలకు ముందు 15 రోజుల సమ్మె సందర్బంగా రాష్టట ప్రభుత్వం పలు హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న శాసన సభ సమావేశాల్లో ఎన్నికల సందర్బంగా విడుదల చేసిన మెనిఫోస్టోలో పేర్కొన్న హామీలను నెరవేర్చేల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్ష పద్దతిని, స్పుటమీ పరీక్షలు ఆశాలతో చేయించే విధానం, ఎఎన్‌సి టార్గెట్‌లు రద్దు చేయాలన్నారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మహిపాల్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్‌ల యూనియన్ జహీరాబాద్ క్లస్టర్ అధ్కక్ష, ప్రధాన కార్యదర్శులు శశిరేఖ, శశికథ, ఉపాధ్యక్షులు నందమ్మా, నాయకులు శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి

**కంది, జులై 19, ప్రభాతవార్త:** మండలంలోని కలివేముల, చర్లగూడెం గ్రామాల్లో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని పురష్కరించుకుని మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి మండల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని లలితకుమారి సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఉపాధి హామి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

**ఆగస్టు 15లోగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ : మాజీ ఎంపి హన్మంతరావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని మాజీ ఎంపి హన్మంతరావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని పార్టీ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే రుణామాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అరు గ్యారెంటీలలో ఇప్పటికే పలు గ్యారెంటీలను అమలు చేశామని త్వరలోనే పూర్తిగా అరుగ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. అధార్ కార్డు అఫ్‌డెట్ చేసుకోకపోవడం వలనే కొంత మంది రైతులకు రుణ మాఫీ కాలేదని..కార్యకర్తలు మాఫీ కానీ అర్హులైన రైతులను గుర్తించి వారికి రుణామాఫీ అయ్యేలా చూడాలన్నారు. అగస్టు 15లోగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. అనాడు యూపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ 70,000 కోట్ల రుణాలను రైతులకు మాఫీ చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ దళిత సిఎం అని చెప్పి ఇదళితులను మోసం చేస్తే..మేము బట్టి విక్రమార్కను డిప్యూటీ సిఎం చేసి వారి అత్మగౌరవాన్ని పెంచామన్నారు. బిఆర్ఎస్ 10 యేండ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలోనే ఉద్యోగల భర్తీ చేపట్టామన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినప్పుడే ఆ పార్టీ పని కథమైందన్నారు. బిఆర్ఎస్ హయాంలో సిఎం కెసిఆర్ తన పేరు కోసం ప్రాజెక్టుల నిర్మాణం పేరిట కోట్లాది రూపాయాల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని తెలిపారు. ప్రాజెక్టులు అన్ని నేడు నేల కూలుతు న్నాయన్నారు. బిఆర్ఎస్ సర్కారు హయాంలో ప్రగతి భవన్‌కు సెక్రటేరియట్‌కు ఎవరిని రానిచ్చేవారు కాదని నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో అందరికీ అనుమతి ఉందన్నారు. రైతులు ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. ఎపిలో విశాఖ ఉక్కు కోసం పోరాటం చేస్తామన్నారు. బిఆర్ఎస్ మరికొంత మంది ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపి హన్మంతరావు

# దేశానికే ఆదర్శం రైతు రుణమాఫీ

**ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్**

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయడం భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జహీరాబాద్ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని హుగ్గెల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం సందేశాన్ని రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపి శెట్కార్ వీక్షించారు. ఈ సందర్బంగా ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్బంగా చేసిన ప్రతి హామిని అమలు చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయడం సాధ్యం కాదని రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ ర్‌రారు, మాజీ ఆర్థిక శాఖ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఈటల రాజజేందర్‌లు అన్నారని ఎంపి గుర్తు చేశారు. రైతుల సంక్షేమాన్ని, అభివృద్దిని కాంక్షిస్తే ఏదైనా సాధ్యమని సిఎం రేవంత్‌రెడ్డి నిరూపించారని ఆనందం వ్యక్తం చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 9402 మంది రైతులకు 56 కోట్ల రూపాయలను మొదటి విడతలో లక్ష రూపాయల రుణాల మాఫీ చేశారన్నారు. త్వరలోనే 2 లక్షల రూపాయలను మరో రెండు దఫాలలతో మాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, రాష్ట్ర కార్పో రేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి, ఏడి బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఎంజి రాములు యాదవ్, పి నరసింహారెడ్డి, కండెం నర్సింలు, ఎంపి ఖాజా మియా, శుక్లవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఏఈఓ ప్రదీప్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.



రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మాట ఇచ్చాం..నరైతు రుణ మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కంగ్టి, జూలై 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పెద్దలు సోనియామ్మ, రాహుల్ గాంధీలు ఇచ్చిన రైతులకు రుణమాఫీ పథకం రైతుల జీవిత కాలంలో చిరస్థాయిగా నిలిచిపోయిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కంగ్టిలో రైతు వేదికలో నిర్వహించిన రుణ మాఫీ కార్యక్రమం మండల స్పెషల్ ఆఫీసర్ నూతన్ కుమార్, కంగ్టి మండల వ్యవసాయాధికారి ప్రవీన్‌చారి ఆద్వర్యంలో రుణమాఫీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు ప్రతి గ్రామంలో ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష వరకు రుణామాఫీ చేయడంతో రైతులు సంబురాలు జరుపుకుంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నట్టేట ముంచిందని, నాలుగు సంవత్సరాల కాలంలో విడతల వారీగా మాఫీ చేస్తామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పట్లో కేవలం బ్యాంకు వారికే లాభాం చేకూర్చారని ఎమ్మెల్యేన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఏడీఏ నూతన్‌కుమార్, ఏఓ ప్రవీన్‌చారి, ఎంపీడీఓ సత్తయ్య, మాగి షుగర్ కేన్ సీడీసీ చైర్మన్ ఎం.డి. షాదుల్, మండల రైతు అధ్యక్షులు బస్‌రెడ్డి, కంగ్టి గ్రామ అధ్యక్షులు చందర్‌రెడ్డి, సిద్దేశ్వర, ఆలయ కమిటీ చైర్మన్ దారం వెంకన్న, మాజీ ఎంపీపీలు రమేష్‌చౌహన్, నాగన్న, మాజీ జడ్పీటీసీ రాథోడ్ సర్దార్ , ప్రకాస్‌రాథోడ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

**రైతుల రుణమాఫీ చరిత్రాత్మకం**

**పెద్దశంకరంపేట, జూలై19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి అపోహలకు గురి కావదన్నారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి అపోహలకు గురి కావద్దన్నారు. త్వరలోనే గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం తన ఖర్చులను తగ్గించుకొని సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సంజీవరెడ్డికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి ఎడ్ల బండిపై ఊరేగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయని మధు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌గౌడ్, జనార్ధన్, ఆర్‌ఎన్. సంతోష్, పెరుమాళ్ గౌడ్, డి. సంగమేశ్వర్, ఆకుల శ్రీనివాస్, బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో6: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**అమీన్‌పూర్‌లో..**

**అమీన్‌పూర్, జూలై19 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయడం దేశంలోనే చరిత్రాత్మకం అని అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు నియోజకవ్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతుల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయడం జరుగుతుందని, ఏడుపాయ వనదుర్గ మాత సాక్షిగా అన్న మాట నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీని నెవరేర్చి మాట నిలబెట్టుకుందని, ముఖ్యమంత్రికి కృతజ్ఞత వారి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగిందని, రుణమాఫీ చేయటానికి తమ వంతు సహకారం అందించిన మన మంత్రి దామోదర రాజ నర్సింహకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, యూసుఫ్, సద్దుల మల్లేష్, ఉపాధ్యక్షులు మన్నె రవీందర్, బీరంగూగ శివాలయం చైర్మన్ సుధాకర్, రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, సతీష్, భిక్షపతి, భవానీపూర్ శంకర్, మహిపాల్‌రెడ్డి, శరత్, పెద్ద మల్లేష్, గోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణాయాదవ్, బొల్లి శ్రీనివాస్, ఇక్రిశాట్ మల్లేష్, ఇక్రిశాట్ మహేష్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్, ప్రవీణ్, సిద్ధు, శరత్, ఈశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నగేష్, కెఎస్‌జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చేసిన హామీలు అమలు చేసి చూపిస్తాం**

**-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**మనూర్, జులై 18, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సంద్బంగా కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన మనూర్‌లోని రైతు వేదికలో సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను ఎమ్మెల్యే రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ 2 లక్షల పంట రుణాలను మాఫీకై చేసిన హామిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే రైతు బరోసా పథంక ద్వార రైతుల ఖాతాల్లో నగదును జమకానున్నాయన్నాయని రైతుల ఆనందోత్సవాల మద్య ప్రకటించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, పంట భీమా లాంటివి అమలు చేసి రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలుస్తుందన్నారు. గ్రామాల్లో స్వంత స్థలాలు ఉంటే డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయనున్నట్లు వివరించారు అంతకు ముందు మండల వీఓలేల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ఏడిఏ నూతనకుమార్, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓలు సంగమేశ్వర్, ప్రవీణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, నాయకులు దిగంబర్‌రెడ్డి, సిద్దారెడ్డి, జగదీష్‌రెడ్డి, రాఘవచారీ, దొండిరావు, బ్రహ్మనందరెడ్డి, రాజు, దత్తు, శ్రీకాంత్‌రెడ్డి, గఉుండేరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి

**ఆసుపత్రి ఎదుట బాధితుల ఆందోళన**

**బెజ్జ ంకి, జూలై 19, ప్రభాతవార్త :** మరికొద్ది సమయంలో తమ ఇంట్లో చిన్నారి పాప బోసి నవ్వులు, కేరింతలతో ఇళ్లంతా సంతోషంగా గడుపుతామని ఊహించిన అ కుటుంబ సభ్యుల అశలు అడియాసల య్యాయి. తమ కుటుంబంలోకి మరో కొత్త వ్యక్తి రాబోతుందని ఎంతో సంతోష పడిన వారి కుటుంబం వైద్యులు చెప్పిన చేదువార్త విని ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వైద్యుల నిర్లక్ష్యానికి అప్పుడే పుట్టిన నవజాత శిశువు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలని ఓ ప్రైవేటు అసుపత్రిలో శుక్రవార ం చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందినచ గుబెరి నరేష్ వర్షిణి దంపతులకు మొదటి కాన్పు కావడంతో మండలంలోని మాదవ నర్సింగ్ హోమ్ ప్రైవేటు అసుపత్రిలో ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్నారు. ఇదిలా ఉండగా నెలలు నిండి గురువారం పురిటి నొప్పులు రావడంతో అదే అసుపత్రిలో చేరారు. వైద్యులు శుక్రవారం సిజేరియన్ చేసి అడశిశువుకు పురుడు పోశారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలుపడంతో నరేష్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ పసిపాపకు సాధారణ పరీక్షల నిమిత్తం కరీంనగర్‌లోని ప్రైవేటు పిల్లల అసుపత్రిలో వైద్యులు మహిళకు సిజేరియన్ చేసిన సమయంలో సరైన చికిత్స అ ందించకపోవడంతనే పసి పాప ఉమ్మనీరు మింగి మృతి చెందిందని తెలుపడంతో బాధిత కుటుం సభ్యుల బంధువులు మండలంలోని మాదవ నర్సింగ్ హోం ముందు బైటాయి ంచి న్యాయం చేయాలని నిరసన చేపట్టగా ఎస్ఐ కృష్ణారెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి సరైన న్యాయం జరిగేలా చూస్తామని సదరు అసుపత్రి యాజమాన్యంతో విచారించగా వారి తప్పును అంగీకరిస్తూ బాధిత కుటు ంబానికి అర్థికంగా అదుకుంటామని తెలుపడంతో బాధిత కుటుంబ సభ్యులు నిరసన విరమించారు. సీజేరియన్ చేయాల్సిన వైద్యులు లేకపోవడంతోనే పసిపాప మృతి' చెందిందని కాన్పు పోయాల్సిన వైద్యులు లేకుండా గర్భిణీ స్త్రీలకు వైదం ఎలా అందిస్తున్నారని స్థానికులు అసుపత్రి యజమాన్యంపై అగ్రహం వ్యక్తం చేశారు.

# మండలంలో రైతు రుణమాఫీ సంబరాలు

**నాగల్‌గిద్ద, జులై 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గురువారం 1 లక్ష రూపాయల వరకు పంటల రుణాలను మాఫీ చేస్తూ రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమచేయడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. మండలంలోని మావినెల్లి రైతు వేదికలో కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి పటాకులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎఐసిసి నాయకులకు జిందాబాద్‌లతో రైతు వేదిక పరిసరాలు దద్దరిల్లాయి. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్ సింగ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, నాయకులు బస్వరాజ్, గుండేరావు, నారాయణ జాదవ్, మనోహర్ పాటిల్, హన్మంత్, శాంతయ్యస్వామి, అనిల్, పండరి నాథ్, నర్సప్ప, నర్సింగ్‌రావు పాటిల్, సంతోష్ పాటిల్, గణపతిరావు పాటిల్, అబ్రేష్, రావణ్, మారుతి, సుభాష్, శంకర్ నాయక్, రాన్జు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన విద్యాసరస్వతి అమ్మవారు



## వైభవంగా మూల నక్షత్ర విశేష పూజలు

**శాకాంబరి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం**

**వర్గల్, జులై 19 (ప్రభాతవార్త):** మూల నక్షత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో అమ్మవారు శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఏర్పాటు చేయగా, వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శుక్రవారం తెల్లవారుజామున మూల విశేష పూజలకు సిద్ధాంతి చంద్రశేఖరశర్మ శ్రీకారం చుట్టారు. అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, లక్ష ద్రాక్ష అర్చన, పుష్పార్చన, చండీహోమం, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. మూల మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా అమ్మవారి నామస్మరణతో ఆలయ సముదాయం మర్మోగింది. అలాగే ఆలయానికి అనుబంధంగా వెలసిన శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ శనైశ్చర ఆలయం, శ్రీ కళ్యాణ వేంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీ చాముండేశ్వరి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కాగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## మహిళలను వేధిస్తే కఠిన శిక్షలు విధిస్తాం

**రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు**

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** మహిళలపట్ల నేరాలకు, వేధింపులకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్షలు విధిస్తామని రాచకొండ కమిషనర్ జి.సుధీర్ బాబు అన్నారు. సరూర్‌నగర్ ప్రాంతంలో కుటుంబ కలహాల వల్ల భార్యను గొంతు నులిమి చంపిన కేసులో నిందితుడు మహ్మద్ నసీరుద్దీన్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షతో పాటు జరిమానా విధించిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. రాచకొండ పరిధిలో జరిగే నేరాల్లో నిష్పాక్షికంగా, వేగవంతమైన దర్యాప్తులు చేపడుతున్నామని, పోలీసు బృందాలు పని తీరు వల్ల నేరస్థులకు శిక్షల శాతం పెరిగి, నేరాల శాతం క్రమేపీ తగ్గుతోందని పేర్కొన్నారు. కష్టసుఖాలు పంచుకుని కుటుంబీకులతో కలిసి ఒకరికొకరు తోడుండాల్సిన భార్యాభర్తల మధ్య వచ్చిన గొడవల్లో చోటు చేసుకునే క్షణికావేశం నేరస్థులను తయారు చేసి ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందని చెప్పారు. ఎవరైనా పరిష్కార మార్గాన్ని ఆలోచించడం మాని క్షణికావేశంలో మహిళలపై దాడులు, వేధింపులకు పాల్పడితే, తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉజ్జయినీ మహంకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తి

**డిసిపి సాధన రష్మీ పెరుమాళ్**

**అడ్డగుట్ట, జూలై 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నార్త్ జోన్ డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. ఈ మేరకు డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ ట్రాఫిక్ డిసిపి రాహుల్, అడిషనల్ డిసిపి పగడాల అశోక్‌తో కలిసి డిసిపి కార్యాలయంలో భద్రతకు సంభంచిన వివరాలను వెల్లడించారు. 1500 వందల పోలీసులు, వంద సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిసిపి తెలిపారు. బోనాలు తీసుకొచ్చే మహిళలకు వీఐపీలకు ప్రత్యేక క్యూలైన్లు...సాధారణ భక్తులకు ఇబ్బంది కలుగకుండా జర్నల్ క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శివసత్తులకు ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకు సమయం ఇచ్చినట్లు వెల్లడించారు. సీనియర్ సిటీజన్స్‌కు,వికలాంగులకు అవసరాన్ని బట్టి ప్రత్యేక వాహణాల ద్వార తీసుకొచ్చి దర్శనం చేయించనున్నట్లు తెలిపారు. దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల కోసం టెంపుల్ దగ్గరలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు డిసిపి రాహుల్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ డిసిపి పగడాల అశోక్‌తో పాటు ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**-జనగాం శాసనసభ్యుడు పల్లా రాజేశ్వరరెడ్డి**

**చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీతన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆశా వర్కర్లకు జీతాలను రూ.18వేలు ఇస్తామని, అదే విధంగా నెలలోమొదటి వారంలో జీతాలు చెల్లిస్తామని, అర్హత కలిగిన ఆశావర్కర్లందరికి ఏఎన్ఎం పోస్టులలో భర్తీ చేసే విషయంలో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వెయిటేజ్ మార్కులు ఇచ్చి అవకాశాలు కల్పించాలని కోరారు. ఆశావర్కర్‌లకు జాబ్‌కార్డులో లేని పనులు చెప్పవద్దని, ఒకవేళ చెబితే వారికి ఇన్‌సెంటీవ్‌లు ఇవ్వాలని రాంబాబు కోరారు. ఈ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పల్లా రాజేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు. ప్రధానంగా ఆశావర్కర్‌లకు ఫిక్స్‌డ్‌గా నెలకు రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు ఆర్.సంతోష, ప్రధాన కార్యదర్శి కరుణ, రబియా,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధనలను తొలగించాలి

**చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** రైతు రుణమాఫిలో రేషన్‌కార్డు నిబంధనలను తొలగించాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్‌యాదవ్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాలు యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో సమితి గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, యాదయ్య, జాతీయ అధ్యక్షుడు యాదయ్య, కవిత, మాధవి, శోభ, పద్మావతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలి సంపత్‌యాదవ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు జారీ చేయలేదని, రైతు కుటుంబం గుర్తింపుకు ఆహారభద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవడం సరైంది కాదని, వెంటనే నిబంధన తొలగించాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన రుణమాఫి నిబంధనల వల్ల అనేక మంది రైతులు రుణమాఫికి అర్హత కోల్పోతారని, అదేవిధంగా ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరుచేయలేదని, ఈ 10 సంవత్సరాలలో వివాహం అయి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్నా రద్దు అయ్యే పరిస్థితి లేదని, వెంటనే రేషన్‌కార్డు నిబంధన తొలగించాలని, పట్టాదార్ పాస్‌పుస్తకం కలిగిన రైతాంగానికి రుణమాఫీ అంటే ధరణీ పాసుపుస్తకాల కంటే ముందు చేతిరాత పహాణీ నకల, మీపహాణీ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాసుపుస్తకాలు మంజూరు కాక పెండింగ్‌లో ఉన్నాయని, అలాంటి రైతులకు కూడా రుణమాఫ వర్తించే అవకాశం లేదన్నారు. మరికొంత మంది రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబరు 12 గడుపు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలని ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరికి రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**ఎఐఎస్ఎఫ్**

**సైఫాబాద్, జూలై 19 ప్రభాతవార్త:** నారాయణగూడ, విఠల్‌వాడీలోని బిసి బాలికల హాస్టల్‌లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సమాఖ్య ప్రతినిధి బృందం హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్యయాదవ్ మాట్లాడుతూ విద్యార్థినీలకు పౌష్టికాహారం అందించడంలో నాణ్యత లోపించిందని, ప్రోటీన్స్‌తో కూడుకున్న అల్పహారం అందించాలని, ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని బలంగా ఉండే ఆహారాన్ని అందిచాలని, సొంత భవనాన్ని నిర్మించాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైబ్రరీలో అన్ని బుక్స్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలను సమర్పిస్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామన్నారు.

## ఘనంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన

**సైఫాబాద్, జూలై 19 ప్రభాతవార్త:**


లోక కళ్యాణార్థం ఆషాడ మాసంను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి), హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని టిటిడి బాలాజీభవన్‌లో వేలాది మంది మహిళలచే శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది వలే ఈ ఏడాది ఆషాడ మాసంలో ఈ కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం అనవాయితీగా జరిగింది. జంటనగరాలలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తి శ్రద్దలతో అమ్మవారికి కుంకుమార్చన గావించడం జరిగింది. పూజా సామాగ్రిని టిటిడి ఉచితంగా అందించింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు భక్తి శ్రద్దలతో అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం సిబ్బంది భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

# ఉజ్జయిని మహాకాళీ ఆలయానికి పోటెత్తిన భక్తులు

- పోలీసు ఆంక్షలు.. ఇబ్బందుల్లో భక్తులు
- క్యూలో గంటల తరబడి వేచి ఉన్న వైనం
- మినీ జాతరను తలపించిన వైనం



ఆలయం వద్ద క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

**బేగంపేట జూలై 19, ప్రభాతవార్త :**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆషాడ బోనాల జాతరకు రెండు రోజుల సమయం ముందుగానే శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఇప్పటికే ఆలయం వద్ద క్యూలైన్ల పనులు పూర్తికాగా మరికొన్ని ప్రాంతాల్లో చివరి దశలో ఉన్నాయి. ఇప్పటికే ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసారు. ఆలయం వద్ద పోతురాజులు విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ నెల 21న అమ్మవారి బోనాలు, 22న రంగం(భవిష్యవాణి) అంబారీ ఊరేగింపు జరగనున్నాయి. అయితే శుక్రవారం ఉదయం నుంచే భక్తుల రద్దీతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ కోలాహలంగా మారి పోయాయి. జంట నగరాల్లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఘటాల ఊరేగింపు, వైభవంగా జరుగుతుంది. అయితే ఒక్కసారిగా ఆలయం వద్దకు ఊహించని విధంగా భక్తులు చేరుకోవడంతో పోలీసులు ఆంక్షలు విధించారు. దీంతో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు కొంత అస హనానికి గురయ్యారు. చిన్నారులతో ఆలయానికి వచ్చిన మహిళలు ఇబ్బందులకు గురయ్యారు.

అంతరాలయంలో దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు వేచి ఉండటంతో క్యూలైన్లలో ఉన్న వారు దర్శనం చేసుకునేందుకు చాలా సమయం పట్టింది. ఒడిబియ్యం సమర్పించేం దుకు వచ్చిన మహిళలను పోలీసులు నిలిపివేయడం తో వారు అసహనం వ్యక్తం చేసారు. ఒడిబియ్యం సమర్పించేందుకు వచ్చిన తమను నిలిపివేయడం ఏంటని వారు పోలీసులను నిలదీసారు. కొందరు తమకు తెల్సినవారిని దర్శనానికి పంపుతూ మిగిలిన వారిని నిలిపివేయడంతో గర్భాలయంవద్ద రద్దీ నెలకొంది. ఈ సమయంలో ఆలయంలోనికి వచ్చిన మహంకాళీ ఏసీపీ సర్దార్‌సింగ్ గర్భాలయం ముందున్న వారిని పంపించి వేయడంతో క్యూలైన్లో కదలిక వచ్చింది. సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది.

**అన్నదానం...**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతర సందర్భంగా శుక్రవా రం ఉజ్జయినీ మహాకాళీ, మాణిక్యాలమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాద కేంద్రం వద్ద బారులు తీరారు. ప్రతి ఏటా వీరు అమ్మ వారి ఆలయం వద్ద ఆషాడ బోనాల జాతరకు అన్నదానం నిర్వహిస్తున్నారు.

**21బోనాలు...22న రంగం(భవిష్యవాణి)...**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతరలో భాగంగా ఈ నెల 21న బోనాలు, 22న రంగం(భవిష్యవాణి), అనం తరం అంబారీపై అమ్మ వారి ఊరేగింపు నిర్వహి స్తారు. లష్కర్ బోనాలు అంటేనే సికింద్రాబాద్ ప్రాంతం అంతా ఆధ్యాత్మికంగా మారిపోతుంది. ఆలయాలను సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు అమ్మ వారి దర్శనాన్ని కల్పిస్తారు. ఈ సందర్భంగా పోలీసులు, దేవాదాయ ధర్మాదాయ శాఖలతో పాటు పలు ముఖ్య శాఖలు పటిష్టమైన ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నారు. పోలీసులు ఆలయానికి వచ్చే అన్ని మార్గాల్లో సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేస్తున్నారు. మహంకాళీ పోలీస్‌స్టేషన్‌లో కమాండ్ కంట్రోలు రూం ఏర్పాటు చేసి ఆలయం తో పాటు ఆలయం వద్ద పరిస్థితులను పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో పోలీసులు పలుమార్లు సమావేశాలు నిర్వహించి శాంతి భద్రతలకు విఘాతం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.



విహెచ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సమితి సభ్యులు

## బోనాల జాతరలో పాల్గొనాలని విహెచ్‌కి ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 19 ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాలు సందర్భంగా ఈ నెల 28వ తేదీన అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి నిర్వహించే బోనాల జాతరకు హాజరుకావాలని ఉత్సవాల సమితి ప్రతినిధి బృందం శుక్రవారం రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావును కలిసి ఆహ్వాన పత్రిక అందించింది. ఈ కార్యక్రమంలో సమితి ముఖ్య సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్-ఛైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి చదువులు ఉన్నతస్థాయికి తీసుకెళతాయి

**మూసాపేట్, జూలై 19, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో మంచిగా చదివినప్పుడే సమాజంలోఎదిగి వృత్తిపరంగా మంచిస్థాయికి ఎదుగుతారని తద్వారా సమాజానికి, దేశానికి ఉపయోపడే వ్యక్తులుగా మారతారని కొరదాల నరేశ్ పేర్కొన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలో ప్రముఖ డిగ్రీ కళాశాల వార్షికోత్స వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో తాను కష్టపడి చదవడంతో డాక్టరేట్ సాధించడంతో పాటు విద్యావేత్తగా ఎదిగి సమాజ సేవ చేస్తున్నట్లు తెలిపారు. అందుకే విద్యార్థి దశలో విద్యార్థులు కేవలం ఎంజాయ్‌లు, అల్లరి చేయడమే కాకుండా అంతకంటే కసితో విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు ఆటలు, పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, కె.వి.లావణ్య, ఆర్గనైజింగ్ డీన్ మోనిక, ప్రిన్సిపల్ మీరావలి, వైస్ ప్రిన్సిపల్ నరేష్, రాధికారెడ్డి పాల్గొన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, జూలై 19 ప్రభాతవార్త :** విద్యుత్ లైన్ల మధ్య మరమ్మతుల కారణంగా నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని హిమాయత్ సాగర్ ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.గంటల నుంచి 11:30గంటల వరకు 11.కేవీ హైదర్షాకోట్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశాంత్ నగర్, తిరుమల గార్డెన్, పావనీ హార్మోని విల్లాస్, బచ్‌పన్ స్కూల్, పద్మశ్రీహిల్స్ కరెంటు సరఫరా ఉండదని... అలాగే ఉదయం 11:30గంటల నుంచి మధ్యాహ్నం 12.గంటల వరకు 11.కేవీ స్నేహితా హిల్స్ ఫీడర్ పరిధిలోని స్నేహితాహిల్స్ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2... అలాగే మధ్యాహ్నం 12.గంటల నుంచి 12:30.గంటల వరకు 11.కేవీ మిలిట్రీ ఫీడర్-2 పరిధిలోని మ్యాపిల్ టౌన్, విశ్వాస్ టౌన్, పిఅండ్‌టీ కాలనీ, ఏబిసిడి అండ్ స్పెషల్ బ్లాక్స్, సన్‌సిటీ, కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా మాకు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు.

## శ్రీవరాల పోచమ్మ దేవాలయం వార్షికోత్సవాలు

**చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్‌లోని శ్రీవరాల పోచమ్మ దేవాలయం 7వ వార్షికోత్సవం సందర్భంగా 22వ తేదీ నుంచి నిర్వహించబోతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎ.కనకరాజు యాదవ్ వివరించారు. శుక్రవారం ఆలయం వద్ద చైర్మన్ సిహెచ్.నిరంజన్, ప్రధానకార్యదర్శి ఎన్.యేసురత్నం, ఉపాధ్యక్షుడు సిహెచ్.సాయిలు, కోశాధికారి బండారు శ్రీరాములుతో కలిసిమాట్లాడారు. 22న ఉదయం గణపతి హోమం, నవగ్రహ పూజ, కళషు పూజ, చండీహోమం, మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు కుంకుమార్చన, 23న సాయంత్రం గంగతెప్ప, సాయంత్రం పుట్టబంగారం, 24న ఉదయం వరాలపోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఉంటుందని వివరించారు.



బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభించిన స్పీకర్

**చార్మినార్, జూలై 19 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీలోని హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయంలో 76వ వార్షిక బోనాల జాతర ఉత్సవాలను తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధ్వజారోహణతో శుక్రవారం ప్రారంభించారు. అంతకు ముందు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దేవాలయంలో శ్రీ మహంకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, హిందూ, ముస్లింలు కలిసి జీవించాలని, సకాలంలో వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షింగా ఉండాలని అమ్మవారిని కోరానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతీ ఇంటికి చేరాలని కోరుకుంటానని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి మంచి ఆరోగ్యం, ముఖ్యమంత్రికి మంచి జరగాలని ప్రజలు కోరాలని ఆయన తెలిపారు. శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయం కమిటి ప్రతినిధులు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు భజరంగ్ పర్షాద్, కె.దత్తాత్రే, రాజారత్నం, సతీష్ కుమార్, ఎస్.పి.క్రాంతి కుమార్, డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా ఆషాడమాసం రెండవ శుక్రవారం సందర్భంగా మాతృమూర్తులచే మందిరంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటోలకు ఇవ్వాలి

**నార్సింగి, జూలై 19 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి, పొడి చెత్తలను వేరు చేసి ఆటోలలో వేయాలని కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కమిషనర్ కార్పోరేషన్ పరిధిలోని 10,12 డివిజన్ల పరిధుల్లోని పలు కాలనీల్లో పర్యటించారు. చెత్త నుంచి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు, చెత్త నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నీరు, చెత్త ఎక్కడ నిలువ ఉంటే అక్కడ దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులైన డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి వాటిని వ్యాపింపచేస్తాయని హెచ్చరించారు. పరిశుభ్రతను పాటిస్తే 80.శాతం వరకు అంటు రోగాలు దూరం అవుతాయన్నారు. ఇళ్లలోనే చెత్తను వేరు చేసి ఆటోల్లో వేయాలని, రోడ్లపై వేయకూడదని సూచించారు. 100.శాతం చెత్తను సేకరించాలని ఆటో కార్మికులకు తెలిపారు. ఎవరైనా ఇళ్ల వారు చెత్తను ఆటోల్లో కాకుండా రోడ్లపై వేస్తే వారి వివరాలు ఇవ్వాలని, మున్సిపల్ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని కమీషనర్ స్పష్టం చేశారు.

## మంగల్‌పాండేకు ఘన నివాళి

**యూసుఫ్‌గూడ, జూలై 19, ప్రభాతవార్త :** స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగాలు చేసిన మంగల్‌పాండే లాంటి అమర యోధులను ప్రతి ఒక్కరు మార్గదర్శకంగా తీసుకోవాలని హిందూ వాహిని నియోజకవర్గం కన్వీనర్ శ్రీనువాస్ రెడ్డి అనానరు. 197వ మంగల్‌పాండే జయంతి సందర్భంగా వివేకానందనగర్ కాలనీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో హిందూ వాహిని కోకన్వీనర్ వంశీ, సుదర్శన్, వెంకట్‌రామ్‌రెడ్డి, నార్లపురం శ్రీనువాస్, జలందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం




మాట్లాడుతున్న ఎస్.బాల్‌రాజ్

**సైఫాబాద్, జూలై 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేరసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలను సవరించకుండా, గత ప్రభుత్వం లాగానే దాటవేస్తున్నదని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆరోపించారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 4కోడ్‌లను తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ 4 కోడ్‌లను అమలు చేస్తామని ప్రకటించడం ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలకడమేనని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికులకు చెల్లిస్తున్న 3 వేల రూపాయల వేతనాన్ని 10 వేలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేయకుండా విస్మరించడం దారుణమన్నారు. పేద ప్రజల ఆరోగ్యమే పరమవాదిగా ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎంలు, 2వ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కారించకుండా వారి శ్రమను దోపిడీ చేయడం దారుణమన్నారు. హామాలీల రేట్లను పెంచాలని, వలస కార్మికులకు రేషన్ కార్డులు పంపిణి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి రోజు ఒక్కొక్క యూనియన్ ఇందిరాపార్కు ఎదుట ధర్నాలు నిర్వహించి, రాష్ట్ర మంత్రులు, అధికారులకు వినతి పత్రాలను సమర్పిస్తామన్నారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ అధ్యక్షత వహించగా, సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఉపాధ్యక్షులు ఎం.ప్రేమ్ పావని, ఏసురత్నం, కార్యదర్శులు నందూరి కరుణకుమారి, ఓమయ్య, నరాటి ప్రసాద్, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



గోవర్ధన్ పల్లార

# గోవర్ధన్ పల్లారకు స్వర్ణం ఖాయం

**మాన్‌సూన్ రెగట్టా ఛాంపియన్‌షిప్**

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** హుస్సేన్‌సాగర్‌లో జరగుతున్న 15వ మాన్‌సూన్ రెగట్టా ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్లు గోవర్ధన్ పల్లారా, దీక్షిత కొమరవెల్లి, ఒడిశాకు చెందిన అలియా సబ్రీన్‌లు శుక్రవారం జరిగిన పోటీల్లో సత్తాచాటారు. అండర్ 16 అప్టిమిస్ట్ విభాగంలో గోవర్ధన్ మరో రేసు మిగిలి ఉండగానే స్వర్ణం, మాన్ సూన్ రెగట్టా ట్రోఫీని ఖాయం చేసుకున్నాడు. తొమ్మిది పాయింట్ల స్పష్టమైన ఆధిక్యంలో ఉన్న అతను శనివారం జరిగే చివరి రేసులో విజయం సాధిస్తే ఎస్‌హెచ్ బాబు స్మారక ట్రోఫిని కూడా గెలిచి డబుల్ ధమాకా మోగించనున్నాడు. రెండోస్థానంలో ఉన్న దీక్షిత అద్భుతం చేస్తేగానీ అతడిని వెనక్కినెట్టి అగ్రస్థానానికి రాకపోవచ్చు. దాంతో గోవర్ధన్ స్వర్ణంతోపాటు జంట ట్రోఫీల ముంగిట నిలిచాడు. దీక్షితకు రజకతం ఖాయం అవ్వగా ..తెలంగాణకే చెందిన రిజ్వాన్‌మొహ్మద్ అనూహ్యంగా ముందుకు వచ్చి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. మూడో స్థానంలో ఉన్న మైసూర్ సెయిలర్ అకాశ్ తంగైతో సమానంగా 60 పాయింట్లతో నిలిచి కాంస్యం కోసం పోటీపడుతున్నాడు. అండర్ 18 అంతర్జాతీయ మిక్స్‌డ్ డబుల్స్‌లో తనుజా కామేశ్వర్ -గణేష్ పీర్కట్ల, వైష్ణవి వీరవంశం -శ్రవణ్ కత్రావత్ చెరో 14పాయింట్లతో స్వర్ణం, రజతం కోసం పోటాపోటీగా తలపడుతున్నారు. అండర్ 18 ఐఎల్‌సిఏ సింగిల్ హ్యాండర్ బాలికల్లో ఒడిశా సెయిలర్ అలియా సబ్రీన్ అగ్రస్థానానికి దూసుకురాగా ,తెలంగాణకు చెందిన మాన్యరెడ్డి మూడోస్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో ఏకలవ్య బాథమ్‌ను రెండోస్థానానికి నెట్టిన మధ్యప్రదేశ్ సెయిలర్ అక్షత్‌ద్రోహ్ మొదటి స్థానానికి చేరుకున్నాడు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ఆంపిల్ లాజిక్ సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా సంస్థ ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉద్యోగినులు నిర్వహించిన ర్యాంప్‌వాక అదరహో అనిపించింది. అనంతరం పలు క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేశారు. ఆతర్వాత ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఈసందర్భంగా సంస్థ సిఈవో మన్నె వెంకన్న చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ఉద్యోగుల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. లైఫ్ సైన్సెస్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ కంపెనీలకు తాము సాఫ్ట్‌వేర్ అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థకు చెందిన 200మందికిపైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

## 21న బిజెపి జిల్లా కార్యర్గం సమావేశం

**హైదరాబాద్, జూలై 19 ప్రభాతవార్త:** బిజెపిని సంస్థాగతంగా పటిష్టం చేయాలని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతమ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం నగర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గౌతమ్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ నెల 21న సెంట్రల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జయగార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గ సమావేశానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరు హాజరు కావాలని గౌతమ్ రావు కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఆనంద్ గౌడ్, సందీప్ సాయి, నందకిషోర్, అమృత, వనం రమేష్, సూర్యప్రకాష్ సింగ్, అనంత లక్ష్మి పాల్గొన్నారు.



అగ్నిప్రమాదంలో కాలిపోయిన భవనం, బూడిదైన వస్త్రాలు

## పాతబస్తీలో అగ్ని ప్రమాదం.. రూ. యాభై లక్షల ఆస్తి నష్టం

**చార్మినార్, జూలై 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ నయాపూల్‌లో ఉన్న కుమార్ షర్ట్స్ షాపులో అగ్ని ప్రమాదం శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. అగ్ని ప్రమాదంలో దాదాపు యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం..నగరంలోని కోఠి ప్రాంతానికి చెందిన అర్షాద్ అనే వ్యక్తి గత కొంత కాలంగా పాతబస్తీ నయాపూల్ రహదారిలో కుమార్ షర్ట్స్ షాపును నిర్వహిస్తున్నాడు. కాగా గురువారం రాత్రి దుకాణం మూసి వేసి ఇంటికి వెళ్లి పోయారు. శుక్రవారం ఉదయం వేకువ జామున 4.30 గంటల సమయంలో కుమార్ షర్ట్స్ షాపు నుంచి ఆకస్మాత్తుగా మంటలు వచ్చాయి. మంటలు భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మూడు అంతస్థులకు చేరుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక కేంద్రాలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయటంతో పెద్ద ప్రమాదం తప్పింది. షాపులో ఉన్న వస్త్రాలన్నీ అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. దాదాపు యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని దుకాణం యజయాని చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందన్న విషయాన్ని చార్మినార్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.. ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘరానా దొంగ అరెస్టు

**తార్నాక, జూలై 19 ప్రభాతవార్త:** తాళాలు వేసి ఉన్న ఇండ్లలో చోరి చేసి తప్పించుకొని తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని అతనికి సహకరించి మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ రాజేందర్ కథనం ప్రకారం... బోడుప్పల్ ఇందిరానగర్‌కు చెందిన పొటెల్ రమేష్(35) వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు 34 కేసుల్లో నిందితుడుగా వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్నాడు. హబ్సిగూడ రవీంద్రానగర్‌లో వనితారెడ్డి ఇంట్లో పని మనిషిగా ఉన్న బి.సులోచన అదే ఇంట్లో ఓ గదిలో ఉంటుంది. గత నెల 26న రాత్రి వేళ్లల్లో ఇంటి గోడ దూకి పనిమనిషి సామాన్లు పెట్టుకున్న గదిలోకి వెళ్లి రమేష్ దొంగతనానికి పాల్పడడ్డాడు. ఉదయం సులోచనా తన గదిలోని వస్తువులు చిందర వందరంగా పడిఉన్నాయి. అల్మారా తెరిచి ఉంది. తలుపులు తెరిచి ఉన్నాయి. అల్మారాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం, 45 తులాల వెండి, రూ. 20వేల నగదు కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన ఆమె వెంటనే పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం తార్నాక చౌరస్తాలో పొటేల్ రమేష్ అలియాస్ పొటేల్(35) అతినికి సహకరించిన యూసుఫ్ బీ(30)లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఓ ద్విచక్ర వాహనం, నాలుగున్నర తులాల బంగారం. 40తులాల వెండిని స్వాదీనం చేసుకొని వారిద్దరిని రిమాండ్‌కు తరలించారు. కాగా రమేష్‌పై 34 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విలేఖరుల సమావేశంలో ఎస్సై.రవి క్రైం టీం పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజేందర్



పోలీసు చెక్‌పోస్టు భవన ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి రూపేష్ చెన్నూరి

## చెక్‌పోస్టు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి

**నాగల్‌గిద్ద, జులై 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోర్గి చౌరస్తాలో పోలీస్ చెక్‌పోస్టు, పోలీసు ఠాణాల భవనాల నిర్మాణానికి శుక్రవారం జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఎస్‌పి పలు సూచనలు చేశారు. ఎస్‌పి వెంట నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ సాయిలులు ఉన్నారు.

## మతిస్థిమితం లేదు.. మాటలు రావు ..!

### ప్రతినిత్యం 15 కిలోమీటర్ల కాలినడక ప్రయాణం

### గత నాలుగేళ్ళుగా బొడ్మట్‌పల్లిలో ఓ వృద్ధుడి నివాసం

**టేక్మాల్, జూలై19 , ప్రభాతవార్త:** మతిస్థిమితం లేని ఓవృద్ధుడి వయస్సు సుమారు (80) ఏఊరో తెలియదు, ఎవరి తాలుకో తెలియదు ఆయనకు మాటలు రావు మా ఊరు కాదు అంటున్న టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామస్తులు అంటున్నారు. ఈయన గత నాలుగేళ్ళుగా బొడ్మట్‌పల్లిలో ఈ వృద్ధుడి ఉంటున్నాడు. అలాగని ఆయన కూలీ చేసుకుంటు జీవనం సాగించడం లేదు సుమా, ఒంటిమీద బట్టలు ఉండవు, నమలాడానికి పళ్ళు లేవు అడగడానికి నోరు లేదు. చాయి, బీడి, ఇస్తే చాలు, ఎవరైనా పాపం అని జాలి చూపి డబ్బులు. తినుబండరాలు ఇచ్చిన ఇవి ఆ గొనే సంచికి పరిమితం అయి కుళ్లిపోవడమే జరుగుతుంది. పనికి రాని చిత్తు కాగితాలు ఎరుకుంటు ఓ గొనె సంచిలో వేసి వాటిని ముట్ట కట్టుకొని సుమారు 20 కిలోల బరువుతో ప్రతినిత్యం 15 కిలోమీటర్ల దూరంలో గల నార్సింగ్, వట్‌పల్లి, రాంసానిపల్లి గ్రామాల వరకు ఆ కాగితాల మూటను బుజాన వేసుకొని ఎండనక, వాననక, చలి అనేది లేకుండా కాలినడక ప్రయాణం చేసి తిరిగి బొడ్మట్‌పల్లికి చేరుకుంటాడు. ఈ గమ్యం తెలియని ఈవృద్ధ బాటసారీనఎవరి తాలుకో మరీ..!! ఎవరైనా మానవత ధృక్పధంతో ఆయనను వృద్ధాశ్రమంలో చేర్పిస్తే బాగుంటుందని గ్రామస్తులు కొరుతున్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయంపై అవగాహన

**సంగారెడ్డి టౌన్, జులై 19, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవవాని చంద్ర సూచనల మేరకు ఇస్మాయల్‌ఖాన్‌పేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి రమేష్ శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సి న అవసరం ఉందన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ హింస, బాల్య వివాహ నిషేదిత చట్టం, పోస్కో చట్టం, వరకట్నం నిషేదిత చట్టంపై న్యాయమూర్తి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయపరమైన విషయాల్లో ఉచిత న్యాయ సహాయం అందుకోవచ్చని, సంగారెడ్డిలోని న్యాసేవాధికార కార్యాలయంను ఆశ్రయిస్తే ఉచిత సలహాలు అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న బీదర్ ఎంపి

**ఝరాసంగం, జులై 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం కర్నాటకలోని బీదర్ ఎంపి సాగర్ ఖండ్రే దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపిని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో జంగములు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎంపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

### -31 మందికి 31లక్షల చెక్కులు

**చౌటకూరు, జులై 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని 31 మంది లబ్దిదారులకు గురువవారం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. మండల కేంద్రమైన చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప తహసీల్దార్ అనుదీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో రెవిన్యూ ఆర్ఐ నాగరాజు, యాదగిరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్, సిడిసి మాజీ చైర్మన్ సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వర్కల రమేష్‌నాయకులు మల్లారెడ్డి, రాములు, ఈశ్వర్‌గౌడ్, సార గోవర్ధన్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్కల రాంరెడ్డి, రామాగౌడ్, మంగలి రాజు, ఆగమయ్య, రఘునాయక్, గణపతి నాయక్, పంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

### -4 గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా

**పుల్కల్, జులై 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దరెడ్డిపేటలో ఏర్పాటు చేసిన 5 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చొరవతో శుక్రవారం ప్రారంభించారు. పెద్దరెడ్డిపేట శావారులోని 3.5 కెవి సబ్ స్టేషన్ ద్వార పెద్దరెడ్డి, సింగూర్, మంతూర్, రైపాడ్ గ్రామాలకు విద్యుత్ సరఫరా అయ్యేది. ఆయూ గ్రామాలకు అంతరాయం కల్గుతు విద్యుత్ సరఫరా అవుతుండటంతో ఆయా గ్రామాల ప్రజల వినతి మేరకు మంత్రి దామోదర్ రాజనర్సింహా 5 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయగా శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభంతో 4 గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహాకు కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న గిరిజన వాసి

**అక్కన్నపేట, జూలై19, ప్రభాతవార్త** మండలంలోని పంతుల్‌తండాకు చెందిన నిరుపేద గిరిజన బంజారా కుటుంబంలో జన్మించిన కరంటోతు మోతీలాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఢిల్లీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. అనాలసిస్ ఆఫ్ ఫ్లేక్సిబుల్ ఫిక్చర్ సెటప్ అండ్ అప్టిమైజేషన్ బిఫోర్ మిల్లింగ్ ఆపరేషన్ అంశంపై విజయవంతంగా పిహెచ్‌డి పూర్తి చేసిన ఆయనకు ఢిల్లీ లోని యూపి గ్లోబల్ యూనివర్సిటీ అను ప్రముఖ విశ్వవిద్యాలయం నుండి మెకానికల్ ఇంజనీరింగ్ నుండి డాక్టర్ పట్టా అందజేశారు. డాక్టరేట్ పట్టా పొందిన మోతీలాల్‌ను తండాకు చెందిన ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**పుల్కల్, జులై 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రైపాడ్ గ్రామంలో గ్రామానికి చెందిన జంగం బసవమ్మ పోషిస్తున్న ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. శుక్రవారం ఉదయం బసవమ్మ తన ఎద్దును మేత కోసం వ్యవసాయ పొలాల వైపు తీసుకుపోతుండగా అటుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో షాక్ తగిలి అక్కడే గిలగిల మంటూ కొట్టూకుంటూ మృత్యువాత పడింది. విద్యుత్ అధికారులు తనకు 1 లక్ష రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితురాలు జంగం బసవమ్మ వినతి చేశారు.

## ప్రారంభమైన రెండవ విడత ఐటిఐ అడ్మిషన్లు

**హుస్నాబాద్, జూలై19, ప్రభాతవార్త** ఐటిఐ మొదటి విడతలో సీటు రాని విద్యార్థుల కోసం ప్రభుత్వం రెండవ విడత అవకాశం కల్పించిందని తేజశ్విని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర వ్యాప్తంగా ఐటిఐ చేసేందుకు ఎదురు చూస్తున్న విద్యార్థులతో పాటు మొదటి విడుతలో సీటు రాని విద్యార్థులు, కళాశాలల్లో సీట్లు వచ్చి సర్టిఫికెట్లు అందుబాటులో లేకుండా అడ్మిషన్ తీసుకోని విద్యార్థులు రెండవ విడతలో దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు ఈనెల 21వరకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వార ఆన్‌లైన్ సెంటర్‌లలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



మైలారంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**నాగల్‌గిద్ద, జులై 19, ప్రభాతవార్త:** రైతులకు పంట రుణాలను మాజీ చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కాంగ్రెష్ నాయకులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. మండలంలోని వల్లూర్ గ్రామంలో శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి చత్ర పటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ నాయకులు పటాకులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ చేసుకున్న సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్‌సి సెల్ నాయకులు ప్రదీప్, అంజిరెడ్డి, నర్సరెడ్డి, మాణిక్, అఫ్రోజ్, నర్సింగ్, ముజఫర్, భీమన్న, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

### వెల్దుర్తిలో..

**వెల్దుర్తి, జూలై19 ప్రభాతవార్త:** వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు పంట రుణాలు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చేసిన వాగ్ధానం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం మండలంలోని ఆరెగూడెం గ్రామ పంచాయితీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శేఖులు, మాజీ సర్పంచి బాలమల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలేష్, సత్తయ్య, నెల్లూరు. కుమార్, బాబు, పోచయ్య, సంజీవులు, సుదర్శన్‌లతో పాటు, ఎన్ఎస్‌యూ మండల అధ్యక్షులు రవితేజతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### రైతుల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వర్గల్, జులై 19 (ప్రభాతవార్త):** రైతుల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వర్గల్ మండలం మైలారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ల కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల రుణమాఫీ చేయడం ఆనందంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి న్యాయం జరగలేదని, కాంగ్రెస్ హయాంలో రైతులకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు లింగ యాదగిరి, గౌండ్ల శ్రీనివాస్, పోతగల్ల రవి, దండు రవి, పోతగల్ల వెంకటేష్, చాకలి పోచయ్య, బూర్గుపల్లి కనకయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

### రుణమాఫీ నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**హుస్నాబాద్, జూలై19, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్ యాదవ్ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో సైతం రైతులకు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని పేరు తెచ్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, నర్సా గౌడ్, రాంబాబు, అనీల్, అశోక్, బంక చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఊరూరా రైతు రుణమాఫీ సంబరాలు

**పుల్కల్, జులై 19, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం రైతులు సంబరాలు చేసుకున్నారు. పుల్కల్ మండలంలో మొదటి విడతగా 3814 మంది రైతులకు 1 లక్ష రూపాయల చొప్పున పంట రుణ మాఫీ జరిగింది. మండలంలోని 5 క్లస్టర్ గ్రామాల్లోని రైతు వేదికలను మామిడి తోరణాలు, రంగురంగు పూలతో అందంగా అలంకరించి బాణా సంచా పేల్లి రైతులు సంబరాలు చేసుకున్నారు. చౌటకూరు క్లస్టర్‌లో 748 మందికి, కోర్పోలులో 695, గొంగ్లూర్‌లో 1145, పుల్కల్‌లో 603, పెద్దారెడ్డిపేటలో 623 రైతులకు లక్ష రూపాయల చొప్పున పంట రుణ మాఫీ జరిగింది. రుణమాఫీ అందుకున్న రైతుల ఆనందం ఎల్లలు దాటిందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ సందర్భంగా ఆయా రైతు వేదికల వద్ద ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ జిందాబాద్‌లతో పరిసరాలు మారుమ్రోగాయి. ఆయా కార్యక్రమాల్లో డిసిసిబబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, నాయకులు గోవర్దన్, మల్లారెడ్డి, రాములు, లక్ష్మారెడ్డి, ఈశ్వర్‌గౌడ్, రఘు నాయక్, ప్రభాకర్‌రెడ్డి, గణపతి నాయక్, పంతులు శ్రీనివాస్, పర్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

**ఝరాసంగం, జులై 19, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం సందేశాన్ని మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు వీక్షించారు. రైతు వేదికల వద్ద రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి రైతులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, మాజీ జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, హఫీజ్, సంగ్రామ్ పాటిల్, మల్లికార్జున్, మఠం రాజ్‌కుమార్‌స్వామి, ఆశ్రఫొలి, రాజేష్, ఖయ్యూం, మండల ప్రత్యేక అధికారి ఐనెస్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, తహసీల్దార్ సంజీవరావు, నాయులు మల్లన్న పాటిల్, వేణుగోపాల్‌రెడ్డి, మూరుతిరావు పాటిల్, సృజన్ పటేల్, నరేష్, సొసైటీ చైర్మన్ గౌసోద్దిన్ పాల్గొన్నారు.

## వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకే క్షేత్ర స్థాయి పర్యటన

**హుస్నాబాద్, జూలై19, ప్రభాతవార్త** విద్యార్థులకు వారి తల్లితండ్రులు పడే కష్టం విలువ తెలియజేయడంతో పాటు వ్యవసాయంపై ప్రతీ విద్యార్థికి అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లినట్లు ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులను వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు తీసుకెళ్లి వ్యవసాయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు గ్రామాలలో నాట్లు వేస్తున్న పొలాలను సందర్శించి విద్యార్థులతో నాటు వేయించడంతో పాటు మొక్కజొన్న తోటలు, డ్రాగన్ ఫ్రూట్స్, కంది పంటలను పరిశీలించి విద్యార్థులతో ఇది వరకే పాఠశాలలో తయారు చేసిన 2వేల రకాల విత్తన బంతులను ఖాళీ ప్రదేశాలలో వెదజల్లించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ సీడ్ బాలింగ్ అనేది విత్తనాలు భూమిపై పడ్డప్పుడు పురుగులు వాటిని తినకుండా ఉండేందుకు మట్టిలో విత్తనాలను బంతులుగా చేస్తారన్నారు. ఇలా చేసిన బంతులను ఖాళీ స్థలాలలో విసరడం వల్ల విత్తనాలు వర్షం పడినప్పుడు కచ్చితంగా మొలకెత్తుతాయన్నారు. విద్యార్థులు పాఠశాల తరగతి గదుల్లో పాఠాలు బోధించడంతో పాటు ఇలా క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్తే వ్యవసాయంపై స్పష్టమైన అవగాహన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్‌తో పాటు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో నిత్యవసర సదుపాయాలు కరువు

**అక్కన్నపేట, జూలై19, ప్రభాతవార్త** మండలంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని గిరిజన నాయకులు గుగులోతు రాజన్, అర్జున్‌నాయక్‌లు మండిపడ్డారు. శుక్రవారం రోజున వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల తిరుమల, సాయి శిర్షిక ఫిలింగ్ స్టేషన్‌లలో ప్రభుత్వ నిబందనలు పాటించడం లేదని కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, హెయిర్ వాక్యుమ్ లాంటి సౌకర్యాలతో పాటు ప్రథమ చికిత్స కిట్లు ఉండాల్సి ఉండగా ఇవేవి పాటించకుండా వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిబందనల ప్రకారం అక్కడ ఉండాల్సి న సౌకర్యాలు ఉన్నట్లు చిత్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో సంబందిత అధికారులు చొరవ తీసుకుని పెట్రోల్ బంకుల్లో ఉండాల్సి న అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## వేస్టేజ్ పరికరాలతో ప్రజల అవసరార్థం సమాజానికి ఉపయోగపడే పరికరాల తయారుపై ఐకేపీ గ్రామ కార్యదర్శులకు అవగాహన

### -జిల్లా కోఆర్డినేటర్ సాయిశ్రీజ

**గుమ్మడిదల, జూలై19 ప్రభాతవార్త:** గుమ్మడిదల ఎంపీడీవో కార్యాలయంలో వేస్టేజ్ పరికరాలతో ఐకేపీ పంచాయితీ కార్యదర్శులు, యువకులు, విద్యార్థులు, ప్రజల అవసరార్థం వివిధ రకాల బొమ్మలు, పరికరాలు తదితర వస్తువులను తయారీపై శుక్రవారం జిల్లా కోఆర్డినేటర్ సాయిశ్రీజ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఉమాదేవి, మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాస్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిశ్రీజ మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయితీల్లో ఉన్నటువంటి మహిళా సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థులు గ్రామంలో ఉన్నటువంటి సిటిజెన్స్ ప్రతి ఒక్కరు వారి ఇంటిలో వేస్టేజ్ వస్తువులతో ప్రజల అవసరార్థం వివిధ రూపాలను ప్రజలు, పిల్లలు ఆకర్షించే విధంగా తయారు చేసి జిల్లా సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే వారికి తగిన ప్రోత్సాహం అందించనున్నట్లు కోఆర్డినేటర్ సాయి శ్రీజ తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శివకుమార్, వివిధ గ్రామల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట

**ములుగు, జులై 19 (ప్రభాతవార్త):** ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామంలో శుక్రవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిడిపిఓ సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలలో ఇంటింటికి తిరిగి మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రెండున్నర సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మెహతాబ్, సునీత, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రవీణ, అంగన్వాడీ టీచర్లు జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతకు ప్రభుత్వం కృషి

### -ప్రాజెక్టు మేనేజర్ జయశ్రీ

**మనూర్, జులై 19, ప్రభాతవార్త:** మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జయశ్రీ అన్నారు. గురువారం మండల కేంద్రమైన మనూర్‌లోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా సంఘాలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ జయశ్రీ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని పాడి గేదెలు, ఆవులు, మీ సేవా కేంద్రాలు, క్యాంటీన్‌లు, చేపల వ్యాపారం, కోళ్ళు, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి వ్యాపారాలు పెట్టుకోవడానికి అవకాశాలు కల్పించిందన్నారు. ఆసక్తి గల మహిళలకు స్త్రీ నిధి ద్వార రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం వంశీకృష్ణ, ఎస్‌బిఎం కో-ఆర్డినేటర్ స్వామి, సీసీలు సంగయ్య, రాములు, నాగమణి, ఆపరేటర్ సంజీవులు, ఆయా గ్రామాల మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కస్తూర్బలో బాలికలకు అవగాహన సదస్సు

**హత్నూర జులై 19. ప్రభాతవార్త:** విద్యార్థినిలు లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించడానికి కృషిచేయాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి అన్నారు. శుక్రవారం హత్నూరలోని కస్తూర్భ గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్య ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో విధ్యను మించిన ఆయుధంలేదని, భవిషత్తులో ఏలాంటి ఒడిదోడుకులను ఎదురైన విధ్యతో ఎదిరించవచ్చునని అన్నారు. ప్రథమిక స్థాయిలోనే చదువులను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. బాలికలు ఏమైన అవంతరాలు ఎదురైన పక్షంలో181 మరియు1098 హెల్ప్‌లైన్ నెంబర్లును ఉపయోగించుకోవాలని అన్నారు. సమవేశంలో పాఠశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి, సఖీ సి.ఎ. కల్పన తదితరులు పాల్గోన్నారు.

## ఎస్ఐ రాజశేఖర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**మనూర్, జులై 19, ప్రభాతవార్త:** మనూర్ పోలీసు ఠాణా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చల్లా రాజశేఖర్‌ను కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పోలీసు ఠాణాకు చేరుకుని ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని ఎస్ఐకి నాయకులు హామి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దారెడ్డి, బిరదర్ దత్తు, శ్రీకాంత్‌రెడ్డి, సంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ మెస్సేజ్‌లపై జాగ్రత్తగా ఉండాలి

### -మండల రైతులకు ఎస్ఐ సూచన

**సిర్గాపూర్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపధ్యంలో కొందరు సైబర్ నేరస్థులు కొత్త ఎత్తుగడతో బ్యాంక్ పేరిట వాట్సాఫ్ యాప్‌లో బ్యాంకు లోగోలో ఎపికె ఫైల్స్ పంపిస్తున్నారని, ఈ లోగోను మనం యాక్సెప్ట్ చేస్తే మన వాట్సాప్ యాప్ నేరస్థుల కంట్రోల్‌లోకి వెళ్ళిపోతుందని, మన కాంటాక్ట్స్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళుతుందన్నారు. ఫలితంగా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే, యుపిఐ ద్వార డబ్బులు దోచేస్తారని ఎస్ఐ వెంకట్‌రెడ్డి రైతులకు సూచించారు. అందుకు ఫోన్‌కు ఎపికె ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఓపెన్ చేయకూడదని సూచించారు. వాట్సాఫ్ యాప్ పనిచేయకుంటే వెంటనే రఇన్‌స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్‌లో రిపోర్టు చేయాలన్నారు. సైబర్ నేరాలకు గురయితే వెంటనే 1930కి కాల్ చేయాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి రైతులకు, మండల ప్రజలకు సూచించారు.

## గృహ సందర్శన చేసిన అంగన్‌వాడి టీచర్లు

**సిర్గాపూర్, జులై 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్‌వాడి టీచర్లు గ్రామంలోని చిన్నారుల ఇండ్లను సందర్శించారు. 3 సంవత్సరాలలో లోపు చిన్నారులను అంగన్‌వాడి కేంద్రానికి పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడిలో చిన్నారులకు, తల్లులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందచేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని 4 కేంద్రాల టీచర్లు పార్వతి, శాంతమ్మ, సావిత్రి, పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రుక్మిణ పాండురంగల పల్లకి సేవ

### -భక్తి శ్రద్ధలతో ఆషాడ ద్వాదశి వేడుకలు

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ఆశాడ ద్వాదశ పర్వదినాన్ని పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయం నుంచి అందంగా ముస్తాబు చేసిన పల్లకిలో రుక్మిణి పాండురంగడి ఉత్సావ విగ్రహాలను ప్రతిష్టించుకుని పట్టణంలోని ఆయా వార్డుల గుండా భజనలు చేస్తూ, పాండురంగడిని స్మరిస్తూ పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవ పట్టణంలోని మాణిక్‌ప్రభు ఆలయానికి చేరుకోగా ఆలయ ఆవరణలో గోపాల కాడ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సిఐ రవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన సిఐ రవిని ఆలయ కమిటి బాధ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అంతకు ముందు ఆలయంలో మహిళా భక్తులు భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామాల పారాయణం చేశారు. ఆలయంలో మమా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయాన్ని సబ్‌రిజిస్ట్రార్ రాజేష్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి క్రిష్ణ ఉపాధ్యక్షులు బాలచందర్, శ్రీనివాస్, సలహాదారు మంకాల్ సుభాష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, సభ్యులు గంటాజి రాజగోపాల్, హద్నూర్ చంద్రశేఖర్, తులసీదాస్ గుప్తా, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారంమార్ కల్పన, మ్యాడం పద్మ, యువజన సంఘం అధ్యక్షులు ఎల్గోయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిల్లో చిన్నారులకు పౌష్టికాహారం

**మనూర్, జులై 19, ప్రభాతవార్త:** అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తామని అంగన్‌వాడి టీచర్లు సంధ్యారాణి, కాశమ్మలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాయికోడ్‌లో అంగన్‌వాడి కేంద్రాల్లో 3 ఏండ్లలోపు చిన్నారులను చేర్చాలని నిర్వహిస్తున్న అమ్మ మాట-అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి రఘురాం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి ఆయలు నాగమణి పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**శివ్వంపేట, జూలై19 ప్రభాతవార్త:** శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం కృషి విజ్ఞాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చంద్రయాన్, సూర్యయాన్ ప్రయోగించే రాకెట్‌లపై కృషి విజ్ఞాన్ సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతారావు అవగాహన కల్పించారు.



ఎస్ఐ సాయిలును సన్మానిస్తున్న బిజెవైఎం నాయకులు

## ఎస్ఐని సన్మానించిన బిజెవైఎం నాయకులు

**నాగల్‌గిద్ద, జులై 19, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సాయిలును శుక్రవారం బిజెవైఎం నాయకులు పోలీసు ఠాణాలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువా కిప్ప సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకరిస్తామని బిజెవైఎం మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, నాయకులు నాగ్‌శెట్టి పాటిల్, విజయ్‌కుమార్‌లు ఎస్ఐ సాయిలు, ఎఎస్ఐ అంజిరెడ్డిలకు హామి చేశారు.

## కనువిందు చేసిన కాశీ జగద్గురువు లింగపూజ

**సదాశివపేట, జులై 19, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌకీ మఠంలో వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ జగద్గురువు 1008 డాక్టర్ చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం, సామూహిక లింగార్చన మహోత్సవ కార్యక్రమం 7వ రోజైన శుక్రవారం కనుల పండువగా కొనసాగాయి. జగద్గురువు డాక్టర్ చంద్రశేఖర్‌ను పిల్లోడి వీరన్న, జయమ్మ, పిల్లోడి విశ్వనాథం, పిల్లోడి భవాని కుటుంబ సభ్యులు దర్శించుకుని ఆశీర్వచనాలు అందుకున్నారు. జగద్గురువు మాట్లాడుతూ ఆశాడ మాసంలో శివపంచాక్షరి మంత్రం జపించడం శుభపరిణామమన్నారు. మహోత్సవ కార్యక్రమాలకు సదాశివపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని జగద్గురువును దర్శింకుని ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, సభ్యులు, భక్తులు పాల్గొని మహా ప్రసాదాన్ని స్వీకరించారు.

## బొక్కస్గాం సొసైటీలో 1.60కోట్ల రుణమాఫీ

**సిర్గాపూర్, జులై 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొక్కస్గాం సొసైటీ పరిధిలోని రైతులకు 1 లక్ష రూపాయలలోపు పంట రుణాలను 1 కోటి 60లక్షల రూపాయల పంట రుణాలు మాఫీ అయినట్లు సొసైటీ చైర్మన్ గుండు వెంకట్‌రాములు తెలపారు. సొసైటీ పరిధిలో 1093 మంది రైతులు ఉండగా రైతులకు 11.50 కోట్ల రూపాయల రుణాలను అందచేసినట్లు గుర్తు చేశారు. లక్ష రూపాయల లోపు రుణాలు పొందిన 393 మంది రైతులకు వారి వారి ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమఅయినట్లు చైర్మన్ గుండు వెంకట్ రాములు తెలిపారు.

## బైపాస్ రోడ్డుకు మరమ్మత్తులు

**నారాయణఖేడ్ టౌన్, జులై 19, ప్రభాతవార్త:** పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల 3, 4, 9 వార్డులకు వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల సహకారంతో మరమ్మత్తు పనులు చేయించారు. రోడ్డుకు శుక్రవారం మరమ్మత్తులు చేయించడంతో అటుగా వెళ్లే వాహనల చోదకులు, ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

### -సిఎం చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం

**సిర్గాపూర్, జులై 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పంట రుణాలను మాఫీ చేయడంతో రైతులు చేసుకున్న రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని సంబరాలకు తానుసైతం సై అన్నారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి సందేశాన్ని ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ షాదుల్, ఏఇఏ, ఏఓ శశాంక్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పిరప్ప, స్వప్న, మనీష్‌పాటిల్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, జైరాజ్, జ్ఞానేశ్వర్ పాటిల్, మహేశ్వర్ సేట్, శివాజీ పాటిల్, సంగారెడ్డి, కృష్ణ, కడపల్ విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిల్లో చిన్నారులకు పౌష్టికాహారం

**మనూర్, జులై 19, ప్రభాతవార్త:** అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తామని అంగన్‌వాడి టీచర్లు సంధ్యారాణి, కాశమ్మలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాయికోడ్‌లో అంగన్‌వాడి కేంద్రాల్లో 3 ఏండ్లలోపు చిన్నారులను చేర్చాలని నిర్వహిస్తున్న అమ్మ మాట-అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్చి వారి బంగారు భవితకు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రఘురాం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి ఆయలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందచేసిన చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతున్న మొగుడంపల్లి మండలంలోనిమన్నాపూర్‌కు చెందిన కెటి రవికుమార్ మెరుగైన చికిత్స అందుకునేందుకు శుక్రవారం తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి 2 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిలో సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు.

# శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాలకు రండి

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించిన రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, దేవాదాయశాఖ, ఆలయ అధికారులు**



సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

**బేగంపేట జూలై 19, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల ఉత్సవాలకు తప్పకుండా రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆహ్వానం అందింది. మహాకాళీ ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి, వేద పండితులు వేణు మాధవశర్మ, ప్రధాన అర్చకులు రామతీర్థశర్మ, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజారామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కల్సి ఆహ్వాన పత్రికను అందించారు.

ఈ సందర్భంగా శ్రీఉజ్జ యినీ మహాకాళీ ఆషాడ బోనాల ఉత్సవాలకు తప్పక హాజరు కావాలంటూ ఆహ్వానించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

**నిజాంపేట్, జూలై 19, ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకు రావడంతోపాటు, మరోవైపు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మమాట - అంగన్‌వాడీ బాట కార్య క్రమానికి శ్రీకారం చుట్టిందని మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాచుపల్లి 19వ డివిజన్‌పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళా భివృద్ధి, శిశు సంక్షేమశాఖ అమ్మమాట - అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారులతో అక్షరాభ్యసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నరేళ్ల వయస్సు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రా లను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, చదువు, ఆరోగ్యం తో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు, నూతన బోధన పద్దతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతీ అంశంలోనూ మెరుగుపడుతున్నాయన్నారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలకు, చంటిపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలియజేశారు. అనంతరం చిన్నారులకు, తల్లులకు ఆపిల్ పండ్లు, అరటిపండ్లు, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, నాయకులు చంద్రగిరి సతీష్, మహిళా నాయకురాలు సబితజలంధర్‌రెడ్డి, ఐసీడీఎస్ ఆఫీసర్, సీడీపీఓ శారద, సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కఠినచట్టాలు చేసినా ఆగని అకృత్యాలు

**◆ మహిళలు, చిన్నపిల్లలపై పెరుగుతున్న వేధింపులు ◆ ఆరునెలల్లో 210 పోక్సో కేసులు నమోదు**



**హైదరాబాద్, జూలై 19,ప్రభాతవార్త:** మహిళలపై విద్యార్థినీలపై రోజురోజుకూ వేధింపులు పెరిగిపోతూన్నాయి. ఈమెయిల్, ఫేస్‌బుక్, వాట్సప్‌లతో మహిళలను బెదిరిస్తున్న కేసులు కామన్ అయ్యింది. ఇప్పటివరకు వేధింపులకు గురవుతున్న బాధితుల్లో ఎక్కువశాతం సాప్ట్‌వేర్ ఎంప్లాయిస్,కాలేజీ విద్యార్థులే ఉన్నారు. అయితే మగవారితో ఉన్న చిన్న చిన్న పరిచయాలతోనే వేధింపులకు గురవుతున్నారని పోలీసుల దర్యాప్తు లో తేలుతుంది. దేశంలో ప్రతిమూడు నిమిషాలకు ఒక నేరం జరుగుతూనే ఉంది.ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు పెచ్చుమీరుతున్నాయి. మారిన సామాజిక పరిస్థితులు, స్థితిగతుల మూలంగా ఎక్కువగా అత్యాచారానికి గురయ్యే విధంగా పురిగొల్పుతున్నాయి. తండ్రి స్థాయిలో ప్రేమానురాగాలు పంచాల్సినవారే పైశాచికంగా లైంగిక దాడులకు పాల్పడమనేది ఊహించుకోలేని పరిస్థితి. ఇలాంటి వేధింపులు భరించలేక కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి.

**కన్నకూతురిపై తండ్రి అత్యాచారం...**

కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే మృగంలా మారాడు. అభంశుభం తెలియని చిన్నారిపై సభ్య సమాజం తలదించుకునేలా దారుణానికి ఒడిగట్టాడు. తప్పతాగి 12ఏళ్ల కన్నకూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే ఒడిశాకు చెందిన ఓవ్యక్తి(36) హైదరాబాద్‌కు వచ్చి మేడిపల్లి, సాయినగర్ కాలనీలో ఉంటూ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతనిని భార్యవదిలిపెట్టిపోవడంతో తల్లితో ఉంటున్నాడు. కూతురు(12)ను హాస్టల్ లో ఉంచి చదివిస్తున్నాడు. కాగా కొన్నిరోజుల కిందట కూతురుకు జ్వరంరావడంతో ఇంటికి తీసుకు వచ్చాడు. ఇంట్లో తల్లిలేని సమయంలో అర్ధరాత్రి మద్యం మత్తులో కూతురుపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలికకు జరిగిన విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**మీర్‌పేట్‌లో మైనర్ బాలికపై అత్యాచారం ..**

ప్రతిరోజు మనచుట్టూ అనేక సంఘటనలు జరుగుతున్న కానీ చాలామంది వాటిని పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనేక సంఘటనలు జరుగుతున్నా.. కానీ చాల మంది వాటిని పట్టించుకోకుండా చూసీచూడటన్లుగా వ్యవహరిస్తున్నారు. అనేక చోట్ల మహిళలపై దాడులు జరుగుతున్నా అందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతన్నా కానీ చాలామంది వారింట్లో పిల్లలు, మహిళల భద్రతపై అలసత్వం వహిస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం మీర్‌పేట్‌లో 12 ఏళ్ల బాలికపై 24ఏళ్ల యువకుడు పలుమార్లు అత్యాచారానికి పాల్పడటంతో ఆ అమ్మాయి గర్భం దాల్చిందని ఆరోపణలు వచ్చాయి. బీహార్ నుంచి వలసవచ్చిన అమ్మాయి తల్లిదండ్రులు ఆమె పరిస్థితిని గుర్తించడంతో ఈపరిస్థితి వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై పోక్సో చట్టంకింద కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**ఆరునెలల్లో 219 పోక్సో కేసులు...**

ఎన్ని చట్టాలు వచ్చినా బాలికలపై లైంగిక వేధింపులు మాత్రం రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కఠినశిక్షలు, నిర్భయ చట్టాలు, పోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేసినా నేరం చేయడానికి నిందితులు వెనుకాడటం లేదు. ఎందుకంటే వాటి అమలు విషయంలోని లొసుగులే వారికి ధైర్యాన్నిస్తున్నాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. తప్పు చేసిన వారిలో చాలా తక్కువ శాతం మందికే శిక్షపడటంతో నిందితులు బరితెగిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్‌లో గత ఆరునెలల్లో 219 పోక్సో కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు చూస్తే కలవరానికి గురిచేస్తున్నాయి. తండ్రి, బాబాయి,మామ, అన్న,తాత అనే తేడా లేకుండా సొంతవారే కామాంధులుగా మారుతున్నారు. గతేడాదిలో మొత్తం 273 పోక్సో కేసులు నమోదైతే ఏఏడాది ఆరునెలల్లోనే 219 నమోదు కావడం విస్మయానికి గురిచేస్తుంది.

# మైక్రోసాఫ్ట్ ఎఫెక్ట్

- ఎయిర్‌పోర్టులో ప్రయాణీకులకు టెన్షన్
- సర్వర్‌లో టెక్నికల్ సమస్యలతో
- 35 విమాన సర్వీసులు రద్దు
- సేవలన్నింటా అడ్డంకులే
- కంప్యూటర్లలో బ్లూస్క్రీన్ ఆఫ్ ఎర్రర్ దర్శనం



**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** ఒక్కసారిగా సర్వర్లు డౌన్ అయిన కారణంగా ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్ పనిచేయడం ఆగిపోయిన నేపథ్యంలో, నగరంలోని వివిధ సర్వీసులకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. శుక్రవారం దాదాపు ఆరు గంటల కంటే ఎక్కువ సమయం మైక్రోసాఫ్ట్ సర్వర్లు డౌనయినట్లు తెలుస్తోంది. సాఫ్ట్‌వేర్‌లో ఔటేజ్ సమస్య కారణంగా ఇబ్బందులు తలెత్తినట్లు ఐటీ నిపుణులు గుర్తించారు. ఈ సమస్యను 'బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్' అంటారని, దీని ప్రభావంతో అంతర్జాతీయంగా విమానాశ్రయాలు, ఆరోగ్య సంస్థలు, ఇతర అత్యవసర సేవలు, టెలివిజన్, వార్తా స్టేషన్లు, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, మార్కెట్లు, రైల్వే, స్టాక్ ఎక్స్ఛేంజి సేవలు, టెకీ కంపెనీలు, స్వతంత్రంగా పనిచేసే ఫ్రీ లాన్సర్ల వద్ద ల్యాప్‌టాప్‌లు సైతం పనిచేయడం ఆగిపోయాయని ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు. దీంతో ఆయా రంగాలకు చెందిన కోట్లాది ప్రజలు పనుల్లోనూ, లావాదేవీల్లోనూ అంతరాయం ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విడోస్ 10,11 ఓయస్‌లతో పాటు 365 యాప్‌లు, సర్వీసుల్లో సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు.

ముఖ్యంగా విమాన సర్వీసులకు భారీగా అంతరాయం కలగడంతో పెద్దమొత్తంలో డబ్బు నష్టం జరిగింది. ఒక్కసారి విమానం క్యాన్సిలయితే లక్షల్లో నష్టం జరిగుతుందని నిపుణులు చెబుతున్నారు.

అటువంటిది కొన్ని గంటల పాటు సర్వర్లు డౌనవ్వడం వల్ల కలిగే నష్టం మరింత ఎక్కువ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యం లో హైదరాబాద్‌లోని విమానాశ్రయాల్లో ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాశారు. ఎన్నో చోట్ల బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్లు ఆగిపోవడంతో ఫ్లైట్లు క్యాన్సిల్ అయ్యాయి. ఎయిర్‌పోర్ట్‌లో డిస్‌ప్లే బోర్డులు కూడా పనిచేయని కారణంగా అధికారులు మాన్యువల్ బోర్డులు ఏర్పాటుచేసి రద్దయిన విమానాల వివరాలు రాశారు. అంతే కాకుండా ప్రయాణికులందరికీ బోర్డింగ్ పాసులను కూడా చేత్తో రాసి ఇస్తున్నట్లు విస్తారా, స్పైస్ జెట్, ఇండిగో తదితర సంస్థలు వెల్లడించాయి. మైక్రోసాఫ్ట్ క్రాష్ అవ్వడాన్ని విశ్లేషిస్తూ సామాజిక మాధ్యమాల్లో కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ సమస్య ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్నందువల్ల ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ అనే హ్యాష్ ట్యాగ్ దుమారం రేపుతోంది.

## ఋతుపవనాలు వచ్చి 40 రోజులవుతున్నా...

# జంట జలాశయాలకు చుక్క నీరు రాలేదు

**ఒక్క భారీ వర్షం వచ్చినా నిండుకుండల్లా మారనున్న జలాశయాలు**
**గండిపేట నుంచి రోజూ 28 ఎంజిడిల నీరు సిటీకి సరఫరా**

**హైదరాబాద్, జూలై 19 ప్రభాతవార్త :** ఈసారి వర్షాకాలంలో ఋతుపవనాలు వచ్చి 40 రోజులవుతున్నా ఆశించిన వర్షాలు కురువడం లేదు. దశాబ్దాల కాలం నుంచి రాజధాని హైదరాబాద్ మహానగర వాసుల దాహార్తిని తీరుస్తున్న జంట జలాశయాలలోకి చుక్క నీరు కూడా కొత్తగా వచ్చి చేరలేదు. ఒక్క భారీ వర్షం కురిసినా జంట జలాశయాలుగా పిలువబడుతున్న గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలు నిండుకుండల్లా మారే అవకాశాలున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాలను మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తుండడం వలన ఈ రెండు జలాశయాల నీటి వాడకం చాలావరకు తగ్గిపోయింది. వేసవి కాలంలో నదీ జలాల తరలింపు తగ్గిన సమయంలోనే గండిపేట, హిమాయత్‌సాగర్ జలాలను రాజధాని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతీ రోజు గండిపేట నుంచి 28.ఎంజిడిల నీటిని నగరానికి సరఫరా చేస్తున్నారు. గండిపేట జలాశయం పూర్తి నీటి మట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం 1779.20 అడుగులు అంటే 1.856 టిఎంసిల నీరుంది. మరో 10.అడుగుల నీరు వస్తే ఈ జలాశయం నిండుకుంటుంది. గత ఏడాది 19 జూలై నాడు 1783.85 అడుగుల నీరు అంటే 2.642 టిఎంసిల నీరుండేది. ఈ సారి కంటే గత ఏడాదే 4.50.అడుగుల నీరు అధికంగా ఉండేది. ఈనెల 10వ తేదీన గండిపేటలో 1779.55 అడుగుల నీరుండేది. అలాగే హిమాయత్ సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యం 1763.50 అడుగులు కాగా ప్రస్తుతం 1755.55 అడుగుల నీరుంది.

ఈ జలాశయం మరో 8 అడుగుల కొత్త నీరు వస్తే నిండుకుంటుంది. రంగారెడ్డి జిల్లాలోనే శంకర్‌పల్లి, మోమిన్‌పేట, వికారాబాద్, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల పరిధుల్లో భారీ వర్షాలు కురిస్తే ఆ వరద నీరంతా వాగుల్లోకి వెళ్లి జంట జలాశయాలలోకి వచ్చి చేరుతుంది. ప్రస్తుతం నగరానికి సరఫరా చేస్తున్న తీరుగానే జంట జలాశయాల నుంచి నీటిని సరఫరా చేస్తే ప్రస్తుతమున్న నీరు ఏడాది వరకు సరిపెట్ట వచ్చని జల మండలి అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేసిన ధర్మకర్తల మండలి

**చాంద్రాయణగుట్ట, జూలై 19 ప్రభాతవార్త :** లాల్‌దర్వాజ పూల్‌బాగ్ చారిత్రాత్మక శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తలమండలి నూతన కమిటీ శుక్రవారం బాధ్యతలుచేపట్టింది. ఆలయ ధర్మకర్తల మండలి కమిటీ ట్రస్టీలుగా బి.లెనిన్‌బాబు, అమరేశ్వర్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్‌రావు, బి. మధుసూధన్, ఆర్. మురళీధర్, ఎం.మోహన్ రెడ్డి, పి.శైలజ, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మోహనాచారిలను రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ నియమించింది. ఈ మేరకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయ నగేష్ సమక్షంలో లెనిన్‌బాబును ఆలయ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ట్రస్టీలను దేవాదాయశాఖ అధికారి కె.సురేందర్ కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్.శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గేష్ గౌడ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

**యూసుఫ్‌గూడ, జూలై 19, ప్రభాతవార్త :** డ్యూటీకి అని వెళ్లిన యువతి అదృష్యమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రహ్మత్ నగర్‌లో నివసించే రాము చెఫ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతడి భార్య సోదరి కుమార్తె 18ఏళ్ళ యువతి అమీర్‌పేటలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తుంది. ఈనెల 18న ఉదయం యువతి డ్యూటీకి వెళ్లింది. సాయంత్రం వరకు తిరిగి రాలేదు. ఆ సమయంలో అతని బావ మరిదికి గుర్తు తెలియని వ్యక్తినుంచి ఫోన్ వచ్చింది. తాను పలాసా జిల్లానుంచి మాట్లాడుతున్నానని షాపింగ్ మాల్‌లో పనిచేసే యువతి బాయ్‌ఫ్రెండ్ అని చెప్పుకొచ్చాడు. తాను ఆ యువతిని పెళ్ళి చేసుకుంటున్నట్టుగా ఫోన్‌లో చెప్పి కట్‌చేసి స్విచ్ఛాఫ్ చేశాడు. దానితో రాము వెంటనే ఈ విషయాన్ని మధురానగర్ పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షేమ వసతి గృహాలు పరిశుభ్రత పాటించాలి

**మెనుప్రకారం నాణ్యమైన ఆహారం, వసతి సౌకర్యం అందించాలి**
**వివిధ సంక్షేమశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదేశం**



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, జూలై 19, ప్రభాతవార్త:** వర్షాకాలంలో వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థులకు డెంగీ, చికెన్ గున్యా, విషజ్వరాలు లాంటి వ్యాధులు ప్రభలకుండా వసతిగృహాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఎస్సీ,ఎస్టీ ,బిసి మైనార్టీ వసతి గృహాల అధికారులు, గురుకులాల ప్రిన్సిపల్స్‌తో నిర్వహించకున్న సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని వసతిగృహాలు, గురుకులాల్లో పరిశుభ్రత, కిచెన్ నిర్వాహణ కుక్ బాధ్యతలు, మెను ప్రకారం ఆహారం, జ్వరం కేసులపై నిఘా ,మేజర్ లేదా మైనర్ రిపేర్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం ఇతర మెటీరియల్ పంపిణీ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థుల కెరీర్ నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య, మెరుగైన వసతిని అందిస్తుందన్నారు. వసతిగృహాలల్లోని విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం, నీటి నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రతిశుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. కిచెన్ నిర్వాహణలో కుక్ యొక్క బాధ్యత, పాత్ర చాలా కీలకమన్నారు. వంటమనిషి స్వీయ పరిశుభ్రత పాటించాలని, వంటచేసేటప్పుడు హెడ్ క్యాప్, చేతి తొడుగులు వాడాలని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. అలాగే జ్వరపీడితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా మెడికల్ క్యాంపులను నిర్వహించాలని అన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో మేజర్, మైనర్ మరమ్మత్తులు చేపట్టాలని యూనిఫామ్స్,పుస్తకాలు పంపిణీ చేయాలని, గత సంవత్సరం 10వతరగతి ఫలితాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న ఇద్దరు జంటలకు ఒకొక్కరికి 2.50,000 విలువగల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్స్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, బిసి ,మైనార్టీ శాఖ అధికారులు పెరిక యాదయ్య, కోటజీ, ఆశన్న, ఇలియాజ్ అహ్మద్, వసతి గృహాల సంక్షేమాధికారులు, గురుకులాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ కేసుల గుర్తింపు వేగవంతం చేయాలి

**జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి**

**హైదరాబాద్, జూలై 19,ప్రభాతవార్త:** వర్షాల నేపథ్యంలో నగరంలో వ్యాధులు ప్రభలకుండా పారిశుద్ధ్య నిర్వాహణ సజావుగా జరగాలని, దీనిపై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం జోనల్ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లు ,సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సూచనలు చేశారు. ఈసందర్భంగా అమ్రపాలి మాట్లాడుతూ వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన పాట్‌హోల్స్‌లను ఎప్పటికప్పుడు పూడ్చివేయాలని తెలిపారు. శానిటేషన్ నిర్వాహణతోపాటు, శానిటేషన్ వర్కర్స్ హాజరు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులను ఎప్పటికప్పుడు గుర్తించి ,సంబంధిత సమాచారాన్ని సకాలంలో అందించాలని ,అదేవిధంగా డెంగ్యూ కేసులు పెరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. చెరువులు ,నాళాల వద్ద ఎలాంటి భవన నిర్మాణాల వ్యర్థాలు, సాలిడ్ వేస్ట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈవిషయంపై సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.

# అనుభవం ఉన్న వైద్యులు చిన్న చిన్న ఆసుపత్రులకు బదిలీ

**బూడిదలో పోసిన పన్నిరులా వారి అనుభవం**

**హైదరాబాద్, జూలై 19 ప్రభాతవార్త :** ప్రభుత్వాలు అనుభవజ్ఞునైన వారి సేవలు వినియోగించుకోడానికి ప్రాధాన్యతనిస్తుంటాయి. నిత్యం ప్రజలకు సేవలందించడంలో నిమజ్ఞమయ్యేవారికి ప్రాధాన్యతనిచ్చి సరైనస్థానంలో కూర్చోబెడతాయి. అనుభవం ఉన్నవారి సేవలు పొందడం ప్రభుత్వ లక్ష్యం. కాని వైద్యశాఖలు అనుభవం పనికిరాకుండా పోయేలా ఉంది. నిత్యం వేల సంఖ్యలో రోగులకు ఎంతో విలువైన సేవలు అందించిన వారికి కేవలం రెండు, మూడు వందలకు మించి రాని ఆసుపత్రులకు బదిలీ చేయడంపై సర్వత్రా విమర్షలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో అనుభవం ఉండి, అంకితభావంతో విధులు నిర్వహించేవారి సేవలను మరింతగా ఉపయోగించుకోవాల్సి ఉండగా వారి సేవలను పరిమితానికే ఉపయోగపడేలా చిన్నచిన్న ఆసుపత్రులకు బదిలీ చేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా దాదాపు నాలుగు సంవత్సరాలపాటు అత్భుతమైన సేవలు అందించిన డాక్టర్ రాజారావును యాదాద్రి భువనగిరిలోని కేవలం 150 పడకలు కూడా లేని అతిచిన్న మెడికల్ కాలేజీకి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. గాంధీ ఆసుపత్రిలో నిత్యం రెండు వేలకు మించి రోగులు వైద్యసేవలు పొందుతారు. దాదాపు 35 వివిధ విభాగాలు రోగులకు వివిధ రకాల సేవలు అందిస్తారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రధానమైన ఆసుపత్రి సూపరింటెండ్‌గా విధులు నిర్వహించిన ఆయనను అతి చిన్న కాలేజీకి సూపరింటెండెంట్‌గా నియమించడం చర్చనీయాంశమైంది. కరోనా సమయంలో దాదాపు 75వేల మందికి ప్రాణాలకు తెగించి ఎంతో విలువైన సేవలు అందించి ప్రాణాలను కాపాడారు. అలాగే గాంధీ ఆసుపత్రి అభివృద్ధిలో ఎంతో కీలకంగా వ్యవహరించారు. అప్పటి వైద్యశాఖ మంత్రులతో పలుమార్లు గాంధీ ఆసుపత్రి దుస్థితిని వివరించి నిధులు సమకూర్చుకొని అభివృద్ధి సాధించడంలో కీలకంగా వ్యవహరించారు. అలాంటి వైద్యుడిని చిన్న కళశాలకు బదిలీ చేయడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అలాగే గాంధీ వైద్య కళాశాల ప్రన్సిపాల్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ రమేష్‌రెడ్డిని కూడా భువనగిరిలోని మెడికల్ కాలేజీకి ప్రన్సిపాల్‌గా నియమించారు. ఇలాంటి బదిలీల వల్ల రోగులకు అందాల్సిన ఎంతో విలువైన సేవలను దూరం చేయడమేనని, ప్రభుత్వం మరోసారి ఆలోచించాలని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా ఉస్మాయినా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేందర్ పరిస్థితి కూడా అలాగే ఉంది. తెలంగాణ రాష్ట్రంలోనే కీలకంగా ఉన్న ఆసుపత్రిలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఎంతో మెరుగైన వైద్య సేవలు అందించారు. వైద్య సేవల్లో తనకంటు ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు. దాదాపు 5 సంవత్సరాల పాటు అత్భుతమైన సేవలు అందించారు. ఎంతో అనుభవం ఉన్న ఆయన సేవలు వినియోగించుకోవడం కాకుండా మహేశ్వరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. ఎంతో అనుభవంతో అత్భుతమైన సేవలు అందిచిన వీరిని గుర్తింపులేని ఆసుపత్రులకు బదిలీ చేసి ప్రాధాన్యతను కోల్పోయేలా చేశారని విమర్శిస్తున్నారు.

**విధి నిర్వహణలో నాలుగేళ్లు...**

విధి నిర్వహణలో నాగుగేళ్లు పూర్తి చేసుకన్న వైద్యులను పెద్ద సంఖ్యలో బదిలీ చేసినప్పటికి కొందరి పట్ల మాత్రం ఉదాసీనంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. నిబంధనలు అందరికి ఒకే విధంగా పాటించి ఉంటే సమస్యే ఉండకపోవచ్చు కాని ఎంతో అనుభవం ఉన్నవారిని చిన్న చిన్న ఆసుపత్రులకు బదిలీచేసి కొందరిని మాత్రం దశాబ్దాలు గడుస్తున్న వారిని మాత్రం బదిలీ చేయడం లేదు. దీంతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. సికింద్రాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రిలో దాదాపు 36 మంది నాలుగేళ్లకు పైగా తిష్టవేసుకొని ఉన్నవారే. ప్రత్యేక కోటా కింద వారిని బదిలీచేయకపోవడంపట్ల విమర్శిస్తున్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఇద్దరిద్దరు ప్రొఫెసర్‌లు 15నుంచి 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక కోటా పేరుతో వారిని బదిలీ చేయకపోవడం చర్చనీయంశంగా మారింది.

# అట్టహాసంగా ప్రారంభమైన లాల్‌దర్వాజ బోనాల జాతర



శిఖర పూజా, ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభిస్తున్న సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సౌత్‌జోన్ డిసిపి స్నేహ మెహ్రా, జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ కమిషనర్ వెంకన్న

**చాంద్రాయణగుట్ట, జూలై 19 ప్రభాతవార్త,** హైదరాబాద్ పాతబస్తీ ఆషాడమాసంలో వైభవంగా జరుపుకునే చారిత్రాత్మక లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి దేవాలయం 116వ వార్షిక బోనాల జాతర ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా శాస్త్రోక్తంగా వేద పండితులు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి గణపతి హోమం, సప్తశతి పారాయణం, ప్రవచనాలు, దేవి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారి ఆలయానికి నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా, జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ కమిషనర్ వెంకన్నతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి డప్పుదరువులు, మంగళ వాయిద్యాలతో పూర్ణ కుంభంతో కమిషనర్‌లకు ఘనంగా స్వాగతం పలికారు. కమిషనర్‌లు కె.శ్రీనివాస్‌రెడ్డి, సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా, వెంకన్న ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆలయం పై శిఖర పూజ, ధ్వజారోహణ గావించి 11 రోజుల పాటు జరిగే బోనాల జాతర ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు కమిషనర్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎ.మాణిక్ ప్రభుగౌడ్ అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, ఆలయ కమిటీ మాణిక్‌ప్రభు గౌడ్, రాజ్ కుమార్ యాదవ్, షీరా రాజ్ కుమార్, బంగ్లా రాజు యాదవ్, చంద్ర కుమార్, వినోద్ కుమార్, శేషు నారాయణ, గడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

**బోనాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి**
**సిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి,**

తెలంగాణలో ఆషాడమాసంలో పాతనగరంలో సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బోనాలకు లాల్‌దర్వాజ సింహవాహిణి మహంకాళి అమ్మవారికి ఎంతో చరిత్ర ఉందని అన్నారు. ఈ సంవత్సరం తన చేతులమీదుగా బోనాల ఉత్సవాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. బోనాల ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అన్ని దేవాలయాలవద్ద కావాల్సిన ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ నెల 28, 29వ తేదిన జరిగే అమ్మవారి బోనాల పండుగకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేసి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు